కర్నూలు । నంద్యాల

వార్త

26 మే, 2023 | శుక్రవారం | పేజీలు 4


# నాపై దాడిచేయించి అక్రమంగా కేసు బనాయించారు

**- మీ ఇంట్లో అడవాళ్లు జాగ్రత్త? : మాజీ మంత్రి అఖిల ప్రియ వార్నింగ్**

**నంద్యాల, మే 25, ప్రభాతవార్త:** ఇటీవల నారా లోకేష్ యువగళం పాదయాత్రలో జరిగిన గందరగోళంలో దాడుల్లో భూమా అఖిల ప్రియపై కేసులు నమోదు చేశారు. కోర్టు కండిషన్ బెయిల్ ఇవ్వడంతో బుధవారం సాయంత్రం విడుదల అయింది. గురువారం నంద్యాల తాలూక పోలీస్‌స్టేషన్‌లో సంతకం పెట్టడానికి వచ్చిన అఖిలప్రియ విలేఖరులతో మాట్లాడారు. అడపిల్లనని చూడకుండా నాపైనే దాడిచేసి కుట్రపన్ని కేసు నమోదుచేయించారని ఇలాంటి కేసులకు భయపడేది లేదని పేర్కొన్నారు. మహిళ అని చూడకుండా నాపై అక్రమంగా కేసు బనాయించారని రాష్ట్రంలో మహిళల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలని పోలీసులు కూడ పట్టించుకోవడం లేదన్నారు. నాపై దాడి చేయించి కుట్రపన్ని కేసుల్లో ఇరికించిన వారికి



వారి ఇంట్లో అడవాళ్లు జాగ్రత్త అంటూ అఖీల ప్రియ వార్నింగ్ ఇచ్చారు. అధారాలతోసహా నాపై దాడిచేయించిన వారి వివరాలు త్వరలో ప్రెస్‌మీట్ పెట్టి నిరూపిస్తానని సవాల్ విసిరారు. నేను అధారాలు లేకుండా ఏ విషయం చెప్పనని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో స్టేషన్ దగ్గరకు వచ్చారు. పోలీసులు ఆమెను లోపలికి పంపించి సంతకం తీసుకొని తిరిగి బయటకు పంపారు. ప్రతిగురువారం, ఆదివారం స్టేషన్‌లో సంతకం పెట్టే కండిషన్‌పై ఆమెకు బెయిల్ మంజూరు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## డిజిటల్ ఎక్స్‌రే మిషన్లు వినియోగించండి

**నంద్యాల, మే 25, ప్రభాతవార్త:** జిల్లాలోని సామాజిక ఆరోగ్యకేంద్రాలకు సరఫరా చేసిన ఎక్స్ రే మిషన్లు, కంప్యూటరైజ్డ్ రెడియోగ్రఫీ సిస్టం పనిచేయని కారణంగా డిజిటల్ ఎక్స్‌రేలు వినియోగంలో లేవని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్‌రెడ్డికి నివేదించారు. గురువారం అన్ని జిల్లా కలెక్టర్లతో విసి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల జిల్లా కలెక్టరు అధికారులతో విసి కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలోని 13 సామాజిక ఆరోగ్యకేంద్రాలకు సరఫరా చేసిన ఎక్స్‌రేలు వినియోగం లేవని వివరించారు. అపరేషన్ థియోటంకు సంబంధించిన పరికరాలు కూడ పంపిణీ చేయాలని జిల్లా కలెక్టరు కోరారు. నాడు నేడు కింద చేపట్టిన పాఠశాలల్లో 30 శాతం నిధులు ఖర్చుచేశారని ఈనెలాఖరులోపు మిగిలిన పనులు పూర్తిచేయాలని అదేశించారు. వైయస్ఆర్ హెల్త్‌క్లినిక్ భవన నిర్మాణాలకు సంబంధించి ఇప్పటి వరకు 32 పూర్తిచేశారని మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పిఆర్ అధికారులను అదేశించారు. పదవ తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్లీ విద్యాలయాల్లో చదివేందుకు, అడ్మిషన్లు తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. కంటి వెలుగు కార్యక్రమం కింద కాంట్రాక్టు అపరేషన్‌లు అన్ని మౌలిక వసతులున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేయించేందుకు చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్లను కలెక్టరు అదేశించారు. సమావేశంలో డిఎంఅండ్ హెచ్ఓ డా.ఆర్ వెంకట రమణ, డా.జఫ్రుల్లా, డా.అంకిరెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# నేడు అవినాష్ బెయిల్ విచారణ..!




- వాదనలకు గంట సమయం కావాలన్నా సిబిఐ
- అందుకే మరుసటి రోజు విచారిస్తామన్న హైకోర్టు
- నేడు 10-30 గంటలకు తెలంగాణ హైకోర్టులో విచారణ
- కర్నూల్‌లో పరిస్థితి యథాతథం
- లక్ష్మమ్మను పరామర్శించిన కెఏ.పాల్
- ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని హెల్త్ బులిటెన్ విడుదల

కడప ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా పడింది. వేసవి సెలవులు కావడంతో వెకేషన్ కోర్టులో విచారణ జరుగుతోంది. అయితే వాదనలు విన్పించేందుకు సుమారు గంట సమయం కావాలని సీబిఐ తరపు న్యాయవాది కోరారు. పిటిషన్లు ఎక్కువగా ఉన్నందున అంత సమయం కేటాయించ లేక విచారణను మరుసటి రోజుకు వాయిదా వేశారు. గురువారంతో ఆయన ముందస్తు బెయిల్ ఉత్కంతతో పాటు, కర్నూల్లో నడుస్తున్న హైడ్రామాకు తెరపడుతుందని అందరూ భావించారు. కానీ మరుసటి రోజుకు వాయిదా పడటంతో ఒకంత నిరుత్సాహం చోటుచేసుకుంది. ఇక కర్నూలులోని హైడ్రామాలో గురువారం చిన్నపాటి ప్రత్యేకతలు ఉన్నాయి. అందులో ఒకటి కేఏ పాల్ అవినాష్ తల్లిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ప్రార్థన చేశారు. అదేవిధంగా అవినాష్ నిర్దోషిగా బయటపడతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే క్రమంలో లక్ష్మమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు బులిటెన్ విడుదల చేశాయి.

కర్నూలు, ప్రభాతవార్త :

## వికటించిన.. వివాహేతర సంబంధం..!

**- చావులో ఒక్కటై ప్రేమికులు..**



ఫైలుఫోటో



ఫైలుఫోటో

**నంద్యాల, మే 25, ప్రభాతవార్త ప్రతినిధి :** అమె కు వివాహము అయి ఒక కుమారుడు కూడా ఉన్నాడు అయితే పెళ్లికాని పరాయి పురుషుని ప్రేమలో పడింది చివరికి అది వికటించగా ఏకంగా చావులోనైనా కలిసి పోదామని నీటికుంటలో పడి ఇద్దరు అత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన గురువారము రేవనూరులో చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లితే నంద్యాల పట్టణంలోని టీచర్ల కాలనీలో చెందిన పర్వీన్ (21) అదే కాలనీకి చెందిన బార్గవ్(25) ఇద్దరు ఇష్టపడ్డారు. అయితే అసలు చిక్కు ఇక్కడే ఉంది, పర్వీను అంతకు ముందే గిద్దలూరు చెందిన ఒక వ్యక్తితో వివాహమై ఒక కుమారుడు కూడ ఉన్నాడు. అయితే పర్వీను అమె నంద్యాలోనే నివాసము ఉంటున్నారుజ ఈ పరం పరలో అదే కాలనీలోని పర్వీన్ ఇంటి పక్కలో ఉన్న వివాహము కాని బార్గవ్‌తో పర్వీనుకు పరిచయము ఏర్పడింది. అది కాస్త వివాహేత సంబంధముగా మారి ఒది ఈ పరంపరలో ఇద్దరు కలిసి తిరిగే వారని అంటున్నారు. అందులో బాగంగా గురువారము పర్వీన్ పుట్టినింటి వారికి సంందించిన కార క్రమంలో రేవనూరులోని దర్గా వద్ద నిర్వహిస్తున్న తరుణంలో అ పంక్షన్‌కు బార్గవ్ రావడము జరిగిందని అందులో బాగంగా పర్వీన్ బార్గవ్ కలిసి బోజనము చేస్తుండగా పర్వీన్ తల్లి అమెను గట్టిగా మందలించినటు సమాచారమ దీనితో మనస్థానము చెందిన ఇద్దరు ప్రేమికులు చావులోనైన కలిసి ఉందామనుకుని ఏకంగ నీటికుంటలో పడి మృతి చెందారని పోలీసులు చెప్పారు. విషయంతెలిసిన వెంటనే సిఐ నారాయణరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి గమనిం ఇ కేసులు నమోదుయ చేశారు.

## సిఎం సభను.. విజయవంతం చేయండి

**- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి,మే25,ప్రభాతవార్త :** పత్తికొండలో జరిగే సిఎం జగనన్న సభను విజయవంతం చేయాలని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆమె రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ బొమ్మనరవి రెడ్డి, సచివాలయం, గృహసారథుల మండల కన్వీనర్ దేశాయ్ సమీర్ కుమార్‌రెడ్డి, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పత్తికొండకు ఈనెల 30న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారన్నారు. అడిగిన వెంటనే మన నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేసిన జగనన్నకు మనమంతా కలిసి అపూర్వస్వాగతం పలకాలన్నారు. సిఎం సభకు అత్యధిక సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేసి పత్తికొండ గడ్డ వైకాపా అడ్డా అని చాటి చెప్పాలన్నారు. అనంతరం క్రిష్ణగిరి మండల నాయకులు, కార్యకర్తలతో సైతం క్రిష్ణగిరిలో ఆమె సమావేశం నిర్వహించి సిఎం సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ కుమార్‌రెడ్డి, క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండల కన్వీనర్‌లు బొమ్మనరవిరెడ్డి, ఆర్‌బి.వెంకటరాముడు, బహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, సచివాలయం, గృహసారథుల వెల్దుర్తి మండల కన్వీనర్ దేశాయ్ సమీర్ కుమార్‌రెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, క్రిష్ణగిరి సొసైటీ అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, నాయకులు ఆగస్టీన్, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి, ఎస్.బోయినపల్లి నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, మాధవస్వామి, రాధాక్రిష్ణారెడ్డి, రత్నాపల్లి భాస్కర్‌రెడ్డి, వెంకటనాయుడు, జి.యస్.ఆరిఫ్, మాలిక్‌బాష, క్రిష్ణాపురం యల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**: మంత్రి బుగ్గన, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష**



**కర్నూలు, మే 25, ప్రభాతవార్త :** జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జైరాజ్ కంపెనీ వారిని అదేశించారు. గురువారం ఓర్వకల్ మండలము, గుట్టపాడు గ్రామంలో నిర్మిస్తున్న జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ పనుల పురోగతి అంశం పై ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఇండస్ట్రీస్ కమీషనర్ ప్రవీణ్ కుమార్ సంబంధిత యాజమాన్యంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ పనులకు సంబంధించిన పురోగతి నెమ్మదిగా ఉందని పురోగతి వేగవంతం చేసి త్వరితగతిన జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ పనులు పూర్తి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని సంబంధిత యాజమాన్యం వారిని అడగగా వారు స్పందిస్తూ ట్రాన్స్పోర్ట్ కి సంబంధించి ఇంటర్నల్ రోడ్స్ వేయించాలని, ఐలా పర్మిషన్ ఇప్పించాలని, నీటి సమస్యను పరిష్కరించాలని, స్ట్రీట్ లైటింగ్ వేయించాలని ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకొని రాగా వారు చెప్పిన సమస్యలకు సంబంధించిన శాఖల వారు సమన్వయం చేసుకొని సమస్యలన్నిటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పనులు పూర్తి చేసేందుకు ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని వాటి ప్రకారం నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందుగా వారు చేస్తున్న పనులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఇండస్ట్రీస్ కమీషనర్ ప్రవీణ్ కుమార్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎపిఎంఐసి జోనల్ మేనేజర్ విశ్వేశ్వర రావు, ఇండస్ట్రీస్ మేనేజర్ రమణ రెడ్డి, జైరాజ్ స్టీల్ ప్లాంట్ కంపెనీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లారీ బోల్తా



**వెల్దుర్తి,మే25,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని 44వ జాతీయరహదారిపై వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్టు వద్ద గురువారం ఓ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఆ లారీలో కర్నూలు నుంచి గొర్రెల ఎరువును రాయదుర్గానికి తరలిస్తున్న సమయంలో లారీ వెల్దుర్తికి చేరుకోగానే స్పీడ్ బ్రేకర్ల వద్ద లారీ అదుపుతప్పి డివైడర్లను ఢీకొట్టింది. దీంతో లారీ టైరు పగిలిపోవడంతో లారీ రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ మీద పడింది. అయితే ఎవరికి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పింది.

# దొంగతనాలు దోపిడిల నియంత్రణకు పటిష్ట చర్యలు

**నంద్యాల క్రైం, మే 25, ప్రభాతవార్త:** జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు, దోపిడిలకు పాల్పడే వాటి నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన పోలీసు కార్యాలయంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌సబంధించి ఇతర అధికారుతో కలిసి నేర సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని అదేశించారు. నేర నియంత్రణకు దోహదంచేసే పలుసూచనలు, మెలకువలను అధికారులకు సూచించారు. కీలకమైన కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోని సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అదేశించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను పట్టుకొని దొంగలించిన సొత్తును రీకవరీ చేయాలన్నారు. రాత్రి సమయాల్లో బీట్ చెకింగ్‌లు పటిష్టంగా తీసుకోవాలని అధికారులకు అదేశించారు. ముఖ్యమైన ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. దొంగతనాలను అరికట్టేందుకు హైవే దారులపై ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదేశించారు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని పాపిలాన్ పరికరం ద్వారా వేలిముద్రలను తనిఖీ చేయాలని సూచించారు. నిర్ణిత గడువులో పెండింగ్ కేసులను పరిష్కార దశకు చేరువయ్యేలా చూడాలన్నారు. నేరస్థులు తప్పించుకోకుండా తగిన సాక్షాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి శిక్షపడేలా అన్ని అధారాలు సేకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. లోన్‌యాప్‌ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తత చేస్తు సైబర్ నేరాలబారిన పడకుండా చైతన్యం కల్పించాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌డిపిఎస్ కేసులను డిఎస్పీస్థాయి అధికారి పర్యవేక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమణ, డిసిఆర్‌బి సిఐ జయరాములు ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఎస్ఐ ముగ్గురు కానిస్టేబుల్ సస్పెండ్

**నంద్యాల క్రైం, మే 25, ప్రభాతవార్త:** ప్రజల, ధన, ప్రభుత్వ ఆస్తులను సొమ్మును కాపాడాల్సిన పోలీసులే భూ కబ్జాలకు పాల్పడడంతో పాటు ముఠాకు సహకరించిన ఎస్ఐ వుశేన్ త్రీటౌన్ కానిస్టేబుల్ మాదవ్, కిశోర్, టూటౌన్‌కానిస్టేబుల్ రవిలపై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి గురువారం సస్పెన్షన్ వేటు వేశారు. ఫోర్జరీ సంతకాలు, నకిలీ డాక్యుమెంట్లతో కోట్ల రూపాయల ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలను కబ్జా ముఠాతో చేతులు కలిపారు. నంద్యాల్లో భూ కబ్జాదారుల దందా విచ్చలవిడగా కొనసాగుతున్న నేపధ్యంలో ఇటీవల భూ కబ్జాలు, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకొని కటకటాలపాలు చేశారు. బాధితుల ఫిర్యాదుతో విచారణ చేసి నలుగురిపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## రైతుభరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పత్తికొండ,మే25,ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదిన పత్తికొండ పట్టణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించే రైతుభరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నందు ఎమ్మెల్యే శ్రీదేవి వైసీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అర్హులైన రైతులకు రైతుభరోసా పథకంలో భాగంలో వారి వారి బ్యాంకు ఖాతాల్లో బటన్ నొక్కి నగదు జమ చేయనున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందని ఆమె తెలిపారు. అదే విధంగా పంట కొనుగోలు డబ్బును కూడా వెంటనే జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఆయా పంటలకు ఉన్న ఇన్సురెన్స్ ద్వారా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంద న్నారు. అలాగే ధరల స్థిరీకరణ నిధి నుండి పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. సీఎం చేపట్టే రైతుభరోసా కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణ దాస్, మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, శ్రీరంగడు, బళ్లారి మోహన్ కృష్ణ, కారం నాగరాజు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల చెంత గడివేముల సంత...!



**గడివేముల, మే25, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలో పెద్ద సంత ఏదంటే గడివేముల సంత అని చెప్పలి. గురువారం నాడు జరిగే ఈ సంతకు మండలంలోని గ్రామాల నుంచి ప్రజలు వచ్చి సంతలో దొరికే రకరకాల వస్తువులను కొనుగోలు చేస్తూ ఉంటారు. కానీ సంత నేడు సమస్యలతో సతమతమవుతుంది. సరైన సంత మార్కెట్ లేకపోవడంతో రహదారి మీదనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఫలితంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఒక్కోసారి సంత సమయంలో టూ వీలర్ వాహనాలు, ప్రజలతో రోడ్డుపై నడిచేందుకు సైతం ఇబ్బంది ఎదురవుతోంది. యేటా సంత గేట్ వేలం ద్వారా పంచాయతీకి లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికీ సంత నిర్వహించే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించం లేదని వ్యాపారస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు సంత మార్కెట్‌పై దృష్టి సారించి ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని పలువురు కోరుతున్నారు. పంచాయతీ అధికారులు కనీస వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. షెడ్లు లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు ఇబ్బందులు పడుతున్నామని, అలాగే సంత వాన పడిన సందర్భంలో బురద నీటి మయంగా మారడంతో వినియోగదారులు కూడా రావడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని వ్యాపారస్థులు, ప్రజలు కోరుతున్నారు.



## నేడు రూ.650.96కోట్ల పనులకు ఆర్థిక మంత్రి భూమిపూజ

**బేతంచెర్ల,మే25,ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి 26వ తేది రూ.650.96కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నట్లు గురువారం ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు తెలిపారు. ఎవరు ఊహించని విధంగా సోమయాజులపల్లె నుండి బేతంచెర్ల మీదుగా డోన్ వరకు 340బి జాతీయ రహదారి వేసేందుకు రూ.650కోట్ల మండల పరిధిలోని హెచ్ కొట్టాల వద్ద 26వ తేది ఉదయం 10గంటలకు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భూమిపూజ చేయనున్నట్లు వారు తెలిపారు. అలాగే బేతంచెర్ల నుండి బనగానపల్లెకు వెళ్లు రహదారిలోని జగనన్న లేఔట్ కాలనీకి ప్రధాన రహదారికి అనుసంధానం చేసేందుకు రూ.96లక్షలతో నిర్మించనున్న వంతెనకు ఆర్థికమంత్రి భూమిపూజ చేయనున్నట్లు వారు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు వైసీపీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# నేడు అవినాష్ బెయిల్ విచారణ



**(మొదటి పేజీ తరువాయి ) :** అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై గురువారం నిర్ణయం రావలసి ఉంది. బెయిల్‌పై మంగళవారం సుప్రీంకోర్టు సూచించిన విషయం తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు సూచనల మేరకు గురువారం బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగాలి. కాగా తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ ముందు ఉన్న పిటిషన్ల జాబితాలో అవినాష్ పిటీషన్ నెంబర్ 77. కాగా ప్రస్తుతం 35 నంబరు పిటిషన్ విచారణలో నడుస్తోంది. అయినప్పటికీ సుప్రీంకోర్టు సూచన మేరకు విచారించేందుకు సిద్ధమైన బెంచ్ వాదనల కోసం ఎంత సమయం కావాలని ఇరువర్గాలను కోరింది. అవినాష్ తరపు న్యాయవాది సాధారణ సమయమేనని చెప్పినప్పటికీ, సిబిఐ తరపున న్యాయవాది మాత్రం పూర్తి వివరాలు కోర్టు ముందుంచాలంటే సుమారు గంటసేపు సమయం కావాలని కోరారు. బిజీ షెడ్యూల్ కారణం విచారణను మరుసటి రోజు చేపడితే అభ్యంతరం లేదా అని అడగడంతో... అందుకు సిబిఐ అభ్యంతరం లేదని చెప్పడంతో విచారణను మరుసటి రోజుకు వాయిదా వేశారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు విచారణ చేపడతామని కోర్టు సూచించింది. సిబిఐ తరపు న్యాయవాది వాదనలు వినిపించేందుకే గంట సమయం కోరారు అంటే అవినాష్ ముందస్తు బెయిల్‌ను అడ్డుకునేందుకు ఎంతగా సిద్ధమైందో అర్థం అవుతుంది. అయినప్పటికీ తమకు మెయిల్ రావడం తథ్యమని వైసిపి వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా శుక్రవారం అవినాష్ రెడ్డి మెయిల్ విషయంలో ఉన్న ఉత్కంఠ తొలగిపోయే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా అవినాష్ తల్లి లక్ష్మమ్మ ఆరోగ్యం కూడా నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు. ఈ సంఘటనలను బట్టి హైడ్రామాకు తెరదింపే సమయం ఆసన్నమైందని అర్థమవుతుంది. ఇప్పటికే కడప జిల్లా వైసిపి నాయకులు కార్యకర్తలు కడప జిల్లాకు వెళ్లిపోవడంతో కొంతవరకు కర్నూల్‌లో ఉద్రిక్తత తగ్గింది అని చెప్పవచ్చు. ఏది ఏమైనా రేపటి హైకోర్టు నిర్ణయం మేరకు అవినాష్ బెయిల్ ఎపిసోడ్‌పై ఇరు వర్గాల నిర్ణయాలు ఉంటాయి.

**కేఏ పాల్ పరామర్శ....**

కెఏ పాల్ గురువారం కర్నూలులోని విశ్వభారతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మమ్మను పరామర్శించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. తరువాత ఆస్పత్రి వద్ద మీడియాతో మాట్లాడారు. వైఎస్ఆర్ సోదరి విమల రెడ్డి వీడియో నా హార్ట్ టచ్ చేసిందన్నారు. అందుకే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మి ఆరోగ్యం మెరుగవ్వాలని ప్రార్థించానన్నారు. ఆ తరువాత అవినాష్ ను కొన్ని ప్రశ్నలు అడిగిన సందర్భంలో అయన ఇచ్చినా సమాధానాలలో... ఈ కేసుతో నాకు ఎటువంటి సంబంధం లేదు అని సమాధానమిచ్చారు అని కే.ఏ.పాల్ తెలిపారు. సీబీఐ విచారణకు తాను ఎప్పుడు పిలిచిన వెళుతున్న కానీ కొంతమంది కావాలనే తనను దోషిగా చిత్రీకరిస్తున్నారు అని అవినాష్ బాధపడ్డారన్నారు. అన్యాయంగా నిర్దోషిని దోషిగా చూపించకూడదన్నారు. వివేకానంద రెడ్డికి నాయ్యం జరగాలని ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు. అన్యాయంగా నిర్దోషిని దోషిగా చూపించకూడదని... అవినాష్ ఎదురుకుంటున్న ఆరోపణలపై సరైన రీతిలోన ఇన్వెస్టిగేషన్ చేసి ఆయనకు న్యాయం జరిగే విధంగా చూడాలని విచారణ సంస్థలను కోరారు.



## వ్యక్తి పై కేసు నమోదు

**బనగానపల్లె,మే25,ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల చెరువుపల్లె గ్రామానికి చెందిన ఆవుల షేక్షావలి ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన రాజమ్మ గారి చిన్న బాషా పై కేసు నమోదుచేసినట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పోలీస్‌స్టేషన్ పరిధిలో గల చెరువుపల్లె గ్రామం నందు నివాసముండే ఆవుల షేక్షావలికి చెందిన మూడు గేదెలను గురువారం తన పొలంలో మేపడానికి తీసుకువెళ్లి అక్కడే వాటిని వదిలి ఇంటికి వచ్చాడన్నారు.అయితే షేక్షావలి పొలం పక్కనే రాజమ్మగారి చిన్న బాషా టమోట,బీరకాయ పంటలను సాగు చేస్తున్నాడన్నారు.కాగా షేక్షావలి గేదెలు పక్క పొలంలో శనిగమాత్రలు తిని అస్వస్థతకు గురై మృతి చెందాయని అయితే రాజమ్మగారి చిన్న బాషా తనకు ఎటువంటి సమాచారం తెలపకుండా శనిమాత్రలు పెట్టడాన్ని వాటిని తిని గేదెలు మృతి చెందాయని దీని వల్ల తనకు రూ.1.30లక్షల నష్టం వాటిల్లినట్లు షేక్షావలి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలియజేశారు.షేక్షావలి ఫిర్యాదు మేరకు రాజమ్మగారి చిన్న బాషా పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

## స్టాంటన్ చర్చి వార్షికోత్సవములు

**కర్నూలు, మే 25, ప్రభాతవార్త :** స్టాంటన్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ చర్చి ఫస్ట్ సర్వీస్ ఒక సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా రేవ్ కే. విక్టర్ ఇమ్మానుయేల్, పాస్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో సంఘ జనరల్ బాడీ చైర్మన్, కే. దేవరాజు మాట్లాడుతూ ఈ నెల 26, 27 మరియు 28 వ తేదీలలో సంఘ వార్షికోత్సవములు ఘనంగా ఏర్పాటు చేయడమైనవన్నారు. ఆ దినాల్లో దైవ వాక్య సందేశాన్ని అందించుటకు రెవ.డా.ఏ జోసెఫ్ కిషోర్‌ను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఆయన అందరికి ఇష్టమైన ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు వ్రాసిన గొప్ప దైవజనులు రెవ.ఏ. బి. మాసిలామని కుమారుడు, ఇంటర్నేషనల్ స్పీకర్స్ మరియు టీవీ ప్రసంగీకులు అని వివరించారు. ఈ అవకాశాన్ని క్రైస్తవ సోదరులందరు వినియోగించుకోవాలని కోరారు. సంవత్సర కాలంగా ఆదివారం ఆరాధనలు తో పాటు అనేక ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతంగా జరిగించుటకు సహకరించిన సంఘ పెద్దలకు సంఘ, సంఘ స్టాండింగ్ కమిటి కి, సంఘ స్త్రీల సమాజానికి, చక్కటి పాటలను పడుతున్న యవ్వనస్తుల టీం కి మరియు సంఘానికి సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సమావేశంలో సెక్రటరీ మరియు ఇతర సంఘపెద్దలు, స్టాండింగ్ కమిటీ వారు పాల్గొన్నారు.

## ఈనెల 27వ తేదిలోపల ఆర్‌టిఏ యాక్టు 25 శాతం సీట్ల భర్తీలో చేరాలి

**నంద్యాల విద్య, మే 25, ప్రభాతవార్తః** విద్యాహక్కు చట్టం సెక్షన్ 12 (1)సి కింద ప్రైవేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించేందుకు అన్‌లైన్‌లో ధరఖాస్తుచేసుకోవడం జరిగిందని మొదటి విడతగా తక్కువ సీట్లకు ధరఖాస్తు చేసుకోగా తిరిగి ప్రభుత్వం రెండవ సారి అన్‌లైన్‌లో ధరఖాస్తుచేసుకున్నారని వీరందరు ఈనెల 27వ తేదిలోపల అయాపాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఎంఇఓ బ్రహ్మం తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నివాస స్థలానికి సమీప ప్రదేశం కిలోమీటరు లోపల ఉన్న ప్రైవేట్ పాఠశాలలో ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటన ఇవ్వడం జరిగింది. మొదటి విడతలో చాల తక్కువ విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా రెండవ విడతలో ధరఖాస్తుకు అవకాశం ఇవ్వగా 71 మంది విద్యార్థులు నిబంధనల ప్రకారం ఎన్నికకావడం జరిగిందన్నారు. వారి వివరాలు నంద్యాల విద్యాశాఖాధికారి కార్యాలయంలో నోటీసు బోర్డు నందు ఉంచడం జరిగింది. తల్లిదండ్రులు వారి పిల్లలకు కేటాయించిన పాఠశాలల్లో వెంటనే చేర్పించాలన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలను చేర్పించిన సమాచారం ప్రైవేట్‌స్కూల్ యాజమాన్యం ఇచ్చిన సమాచారం ఎంఇఓ కార్యాలయానికి చేర్చాలని ఆయన పేర్కొన్నారు.

## తాగునీటి సమస్య సత్వర పరిష్కారం

**శిరివెళ్ల, మే 25, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని నాయి బ్రహ్మణ కాలనీ నందు ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా నాయి బ్రహ్మణ కాలనీ వాసులకు మంచినీటి ఎద్దడిని తీరుస్తానని హామి ఇవ్వడం జరిగింది. గురువారం కాలనీలో బోరు వేయడం జరిగిందని సర్పంచ్ లక్కాసుల సాలమ్మ వైస్ సర్పంచ్ ఇంతియాజ్‌లు తెలిపారు. ఎమ్మెల్యే సత్వరమే తాగునీటి సమస్య తలెత్తకుండా బోరు వేయడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఇఓఆర్‌డి సాల్మన్, ఎంపిపీ నాయక్ మహమ్మద్ వసీమ్, నీటి సంఘం కార్యదర్శి మంగలి బాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో అడ్మిషన్లు




**నంద్యాల టెక్కె, మే 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చూస్తే వారికి కొమ్ముకాస్తున్నట్లుగా ఉందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్ఎండీ.రఫీ పేర్కొన్నారు. గురువారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు వినోద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎస్ఎండీ.రఫీ మాట్లాడుతూ శ్రీ చైతన్య, ఎస్ఆర్‌తో పాటు ఇతర విద్యాసంస్థలు అడ్మిషన్లను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతోందన్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులను మభ్యపెట్టి యద్ధేచ్ఛగా అడ్మిషన్లు జరుపుతున్న విద్యాసంస్థలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఒక శాఖ పేరుతో అనుమతి తీసుకుని దాని పేరుతో రెండు మూడు శాఖలతో విద్యాసంస్థలను నడుపుతన్నారని అలాగే అనుమతి ఒకచోట తరగతుల నిర్వహణ మరోచోట జరుగుతుండడాన్ని చూస్తే సంబంధిత శాఖ అధికారులు ముడుపులు తీసుకుని అనుమతులు ఇస్తున్నారని అర్థం అవుతుందన్నారు. అడ్మిషన్ల పేరుతో లక్షలాది రూపాయాలు వసూలు చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఈ దోపిడిని అరికట్టాలని అనుమతి లేకుండా అడ్మిషన్లు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో పీడీఎస్‌యూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరి, నవీన్, నాయకులు వెంకటేష్, హరి, వంశీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానం పొందండి

**వెల్దుర్తి,మే25,ప్రభాతవార్త :** విద్యార్థులు సెలవుల్లో గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానం పొందాలని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు సూచించారు.స్థానిక శాఖ గ్రంథాలయాంలో రోజువారి కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయాధికారిణి కవితబాయి అధ్యక్షతన గురువారం సమ్మర్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా హరిసింహానాయుడు శాస్త్రవేత్తలు,మేధావులు,విజ్ఞానవంతుల జీవిత చరిత్ర పుస్తకాలను విద్యార్థులతో చదివించారు.అనంతరం వారికి బిస్కెట్లు,చాక్లెట్లు పంపిణీ చేశారు.



## రజికులు ప్రత్యేక చట్టాన్ని తీసుకునిరావాలి -రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి



**కంపమల్ల(కోవెలకుంట్ల),మే 25,ప్రభాతవార్త :** దేశంలో రాష్ట్రంఓల ఎన్ని ప్రభుత్వాలు మారిన రజికులు తలరాతలు మారడము లేదని వారి కోసం ప్రత్యేక చట్టాలు తీసుకుని రావాలని రాష్ట్ర రజిక సంఘం రాష్ట్ర కార్యదర్శి అల్వకొండ మద్దిలేటి కోరారు.గురువారము మండల పరిదిలోని కంపమల్ల గ్రామంలో రజిక సంఘం సమావేశము నిర్వహించారు. ఈసందర్బమగా కార్యదర్శి అల్వకొండ మద్దిలేటి మాట్లాడుతూ నేటి సమాజములో ఉన్న కులాలందరి మురికిని శుబ్రము చేసేది ఒక రజికుల మాత్రమే అన్నారు. వారి బట్టలను శుబ్రము చేసి ప్రజలందరి అరోగ్యముగా ఉంచుతున్నారని చెప్పారు. అయితే ఎంత మంది ఎన్నికులాలకు బట్టలు శుబ్రము చేసిన రజికులు తలరాతలు మాత్రమే మరాలేదన్నారు. చాలిచాలని వేతలనాలు కాలం వెల్లదీస్తున్నారని చెప్పారు. అర్ధికంగా జామాసికంగా పూర్తిగా వెనుకపడ్డారని చెప్పారు. అలాగే గ్రామీప్రాంతలో నేటికి రజికులు వేదింపులను వేదింపులకు గురి చేస్తున్నారని అలాగే గ్రాబ బహిస్కరణ లాంటివి నేటికి కొనసాగుతున్నాయని చెప్పారు.చ ఇప్పటికై రజికులు ప్రత్యేక చట్టాన్ని తెచ్చి రక్షణ కల్పించాలని అయన డిమాండు చేశారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**బండిఆత్మకూరు, మే 25, ప్రభాతవార్తః**

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని బండిఆత్మకూరు ఫారెస్టు రేంజర్ నాసిర్‌ఝా అన్నారు. ఫారెస్టు అఫీసరు అదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన లైఫ్ స్టైల్ ఫర్ ఇన్విరాల్‌మెంట్ కార్యక్రమంలో మండలంలోని ఏ కోడూరు, కరిమద్దెల, జిసి పాలెం, సంతజూటూరు గ్రామాల్లో అటవీ సిబ్బంది గ్రామస్థులకు అవగాహన కలి ్పంచారు. ఈసందర్భంగా నాసిర్‌ఝా మాట్లాడుతూ ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పేర్కొన్నారు. జీవన శైలీలో వ్యర్థాలు సృష్టి ్టంచే వనరులు ఉపయోగించడం తగ్గించాలని గ్రామస్థులకు తెలియజేశారు. మనం ప్రతినిత్యం ఉపయోగించే వస్తు వ్యర్థాల వల్ల పర్యావరణం కలుషీతం అవుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రతిఒక్కరు మొక్కలు నాటి పచ్చదనం అభివృద్ధికి కృషిచేయాలని పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఎఫ్ఎస్ఓలు సుబ్బయ్య, రవీంధ్రనాయక్, ఎఫ్‌బిఓలు మదార్‌సాహెబ్, రామకృష్ణ, వెంకటరమణ, హైమావతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నాగశేషు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**నంద్యాల టెక్కె, మే 25, ప్రభాతవార్త:** బుధవారం రాత్రి కురిసిన గాలి వానతో రూ.లక్షకు పైగా ఆస్తి నష్టం జరిగిన నాగశేషు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలవకొండ మద్దిలేటి ప్రభుత్వాన్ని కోరారు. నంద్యాల మండలం మిట్నాల గ్రామంలో నివాసం ఉంటున్న రజక నాగశేషు రజక వృత్తి చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్న రాత్రి కురిసిన వర్షంతో ఇళ్ల కోల్పోవడంతో దిక్కులేని వారయ్యారన్నారు. రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకుని రజక సంఘీయులుగా నాగశేషు కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం దా ్వరా ఆర్థిక సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చామన్నారు. అధికారులకు విన్నవించినా ఇంతవరకు స్పందించలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి నాగశేషు కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా కార్యదర్శి విశ్వనగర్ రాము, మిట్నాల గ్రామానికి చెందిన రజకులు పాల్గొన్నారు.

## కౌలు కార్డు కేవలము 11నెలలకువర్ధింపు




**దొర్నిపాడు(కోవెలకుంట్ల,మే 25,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు జారీ చేసే కౌలు కార్డు 11నెలలు మాత్రమే పని చేస్తుందని డబ్యుకొత్తపల్లె విఆర్ఓ ప్రవీన్‌కుమారు చెప్పారు. గురువారము దొర్నిపాడు మండలంలోని డబ్యుకొత్తపల్లె గ్రామంలో కౌలు కార్డులపైకౌలు రైతులకు భూ యజమానులకు ఎఓ శ్రీకృష్ణ అదేశాల మేరకు అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి అలాగే రైతు భరోసా వర్థింప చేయడానికి ఈ కార్డు 11మాసలు ఉపయోగ పడుతుందని చెప్పారు.ఈకార్యక్రమంలోవ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వెంకటయ్య ఆశయాల కోసం ప్రతిఒక్కరు పనిచేయాలి -సీఐటీయు




**బేతంచెర్ల,మే25,ప్రభాతవార్త:** కార్మికుల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యూనియన్ స్థాపించిన కామ్రేడ్ వెంకటయ్య ఆశయ సాధన కోసం సీఐటీయు అనుబంధ సంఘాలు,కార్మికులు ప్రతిఒక్కరు పనిచేయాలని సీఐటీయు మండల కార్యదర్శి యల్లయ్య,లారీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వై.బి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.వెంకటయ్య 25వ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని సీఐటీయు కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులరి ్పంచారు.అనంతరం డ్రైవర్స్ కాలనీలోని కామ్రేడ్ వెంకటయ ్య స్మారక స్థూపం వద్దకు వెళ్లి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైనికులుగా పనిచేసి పదవి విరమణ చెందిన వెంకటయ్య లారీ డ్రైవర్లు,కార్మికుల అవస్థలను చూసి 1979లో 40 మంది కార్మికులతో లారీ వర్కర్స్ యూనియన్ స్థాపించడం జరిగిందన్నారు.ఎవరు ఎన్ని ఆటంకాలు కలి ్పంచినా పట్టుదలతో యూనియన్‌ను స్థాపించి కార్మికులను ఇబ్బందుల నుండి విముక్తులను చేసేందుకు కృషి చేయడం జరిగిందన్నారు.నాటి నుండి సీఐటీయుగా ఎన్నో అనుబంధ సంఘాలుగా ఏర్పడి నేడు దాదాపు 10వేల మంది కార్మికులు యూనియన్‌లో సభ్యత్వం పొందడం జరిగిందన్నారు.అలాంటి వ్యక్తి ఆశయాల కోసం ప్రతిఒక్క కార్మికుడు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు రామాంజనేయులు,మద్దిలేటిస్వామి,నగేష్,ఎస్.ఏ.కలాం,జలంధర్,స్వామినాయుడు,వేణుగోపాల్,రాజు, దస్తగిరి,గనిబాషా,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలి

**- నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి**



**బేతంచెర్ల,మే25,ప్రభాతవార్త:** రా ష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో అతి తక్కువ కాలంలోనే నగర పంచాయతీని సమగ్రాభివృద్ధి దిశగా తీసుకువెళ్లడం జరుగుతుందని దీనికి ప్రతిఒక్కరు సహకరించాలని నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి పిలుపునిచ్చారు.గురువారం స్తానిక నగర పంచాయతీ కార్యాలయం నందు కమిషనర్ రమేష్ బాబుతో కలిసి కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జంగాలపేటలో సీసీ రోడ్ల ఏర్పాటు,కందకం వద్ద మురుగు కాలువ నిర్మాణం,ఇతర అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది.అలాగే పట్టణంలో వీధికుక్కల బెడద పై చర్చించారు.వీధి కుక్కలను పట్టుకుని వ్యాక్సిన్లువేసి వదిలిపెట్టడం జరుగుతుందని ఎక్కడ కూడా వీధికుక్కలను చంపడంలేదని వారు స్పష్టం చేశారు.అనవసరమైన ఆరోపణలు చేయడం తగదన్నారు.ఇటీవలే ఓ వ్యక్తి వీధికుక్క కాటుకు గురై మృతి చెందిన విషయం తెలిసిందేనని ఆ కుటుంబం ఇబ్బందులపాలైన విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలని ఆయన సూచించారు.వీధికుక్కల విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని వాటికి వైద్యులు,నిపుణుల సలహా మేరకు వ్యాక్సిన్లువేసి వదిలిపెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.నగర పంచాయతీ మరింత వేగంగా అభివృద్ధి చెందేందుకు కౌన్సిలర్లు కూడా బాధ్యతగా వ్యహరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నాగవెంకటేశ్వర్లు,ఇతర కౌన్సిలర్లు,నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్డులపై రైతులకు అవగాహన



**గడివేముల, మే25, ప్రభాతవార్త ;** మండలంలోని వండుట్ల, గని, మంచాలకట్ట గ్రామాల్లో గురువారంనాడు వ్యవసాయ, రెవెన్యూ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు సోదరులకు కౌలు కార్డుల జారీకి కావాల్సిన విధి విధానాలు, ఉపయోగాలు తెలియజేశారు. కార్డుల వల్ల ఉపయోగాలు కనీస మద్దతు ధరకు అమ్ముకునే దానికి, పంట నష్టపరిహారం, పంట నష్టపోతే ఉపయోగ పడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకానికి డాక్టర్ వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలకు కౌలు కార్డు ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన జయప్రదం చేయండి



**హొళగుంద,మే 25,ప్రభాతవార్త :** ఈ నెల 31న ఆలూరులో జరిగే మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది అన్నారు. గురువారం మండల పరిధిలోని గజ్జహళ్లి,చిన్నహ్యాట, వందవాగిలి,పెద్దగోనెహాలు గ్రామాలను సందర్శించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75సం॥లు అవుతున్నా గ్రామాల్లో అంటరానితనం,నిస్పృశ్యత,చిన్న చూపు చూస్తున్నారన్నారు. అలాగే ప్రస్తుతం పాలిస్తున్న పాలకులు అంబేద్కర్ ఆశయాలు,రాజ్యాంగాన్ని మార్చేయాలని కుట్ర పన్నుతున్నారన్నారు. అందులో భాగంగా ఈ నెల 31న జరిగే మాలల సింహగర్జనకు మాల కుటుంబ సభ్యులందరు యువత,మహిళలు వేలాదిగా తరలివచ్చి మాలల ఐక్యతను చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల్లో మాల సామాజిక వర్గానికి చెందిన దాదాపు 67గ్రామాల్లో వ్యవసాయం,కుల వృత్తి,కాటికాపరులుగా పనిచేస్తూ జీవనంసాగిస్తున్నారన్నారు. తాలుకలో సుమారు 24వేలమంది మాలలు ఉన్నారన్నారు. రాబోయే 2024ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాలలకు ఎమ్మెల్యే,ఎంపి టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆలూరు తాలుకలో వివిధ రాజకీయ పార్టీలు మాల కులానికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వకుండ కేవలం పార్టీ అనుసంధానం ఉన్నటువంటి ఎస్సి సెల్ పోస్టులు ఇస్తూ అన్యాయం చేస్తున్నారన్నారు. మాలలకు న్యాయం జరిగే వరకు ఐకమత్యంతో పోరాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కమిటీ నాయకులు, గ్రామపెద్దలు,యువకులు ఈరన్న,వన్నూరు,గోపాల్,వీరభద్ర,మల్లికార్జున,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదస్థితిలో మహిళ మృతి

**హాలహర్వి,మే 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిలేహాలు గ్రామంలో అనుమానస్పదస్థితిలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ గిడ్డయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు బిలేహాలు గ్రామానికి చెందిన ఇందిరమ్మ(23)అనే వివాహిత గత రెండేళ్ల నుంచి భర్త క్రిష్ణమూర్తితో కుటుంబ సమస్యల వల్ల తరచూ గొడవ పడేవారని తెలిపారు. అదేక్రమంలో గురువారం మద్యాహ్నం మృతురాలు ఇందిరమ్మ,భర్త క్రిష్ణమూర్తి ఇద్దరు గొడవపడ్డారు. భర్త క్రిష్ణమూర్తి ఇందిరమ్మను గట్టిగా మందలించడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో అనుమానస్పదంగా మృతిచెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు,ఏఎస్ఐ ఇంద్రుడు,పోలీస్‌కానిస్టేబుల్ గోవర్ధన్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మృతురాలు ఇందిరమ్మ తల్లి గాదెమ్మ తన కూతురు ఇందిరమ్మను మానసికంగా,శారీరకంగా వేధింపులకు గురి చేసి భర్త క్రిష్ణమూర్తి,అత్త లక్ష్మి,మామ గాదిలింగప్పలు కొట్టి చంపారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గాదెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని హెడ్‌కానిస్టేబుల్ గిడ్డయ్య గౌడ్ తెలిపారు.

## వలంటీర్ల సేవలు రాష్ట్రాభివృద్ధికి పునాదులు



**మిడుతూరు, మే25, ప్రభాతవార్త ;** రాష్ట్ర అభివృద్ధికి వలంటీర్ల సేవలు ఎంతో కీలకమని, వారి సేవలు రాష్ట్ర అభివృద్ధికి పునాదులని నాగలూటి, పైపాలెం గ్రామ సర్పంచులు ఉషారాణి, రామచంద్రుడు అన్నారు. మండలంలోని నాగలూటి, పైపాలెం గ్రామాల సచివాలయంలో వలంటీర్లకు వందన కార్యక్రమంలో భాగంగా వలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు ఉషారాణి, రామచంద్రుడు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం పదవి బాధ్యతలు చేపట్టాక అవినీతి నిర్మూలన సంస్కరణలో భాగంగా వలంటీర్ల వ్యవస్థ ఒకటి అన్నారు. ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందే క్రమంలో అవినీతికి తావు లేకుండా చేసే ఉద్దేశ్యంతో ఎంతో కీలకపాత్ర వహిస్తుండేది వలంటీర్ల వ్యవస్థ అని చెప్పారు. కాబట్టి వలంటీర్లు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎంతో జాగ్రత్తగా మెలిగి ప్రభుత్వానికి మంచి పేరు తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ తమిదల నాగతులసిరెడ్డి, వైకాపా నాయకులు చిన్నపుల్లారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, ఎల్లారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో నంద్యాల వెలాసిటి కళాశాలలో ఒకరు డీబార్ 935 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, మే 25, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో గురువారం జరిగిన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో మొదటి సంవత్సరం నంద్యాల వెలాసిటి జూనియర్ కళాశాలలో ఓ విద్యార్థి మాల్‌ప్రాక్టిస్ కేసుకింద బుక్‌చేసినట్లు డీబార్ అయినట్లు ఆర్ఐఓ గురవయ్యశెట్టి తెలిపారు. మొదటి సంవత్సరం 87 పరీక్ష కేంద్రాల్లో జనరల్ విద్యార్థులు 14397 మంది ధరఖాస్తు చేసుకోగా 13763 మంది హాజరయ్యారు. 634 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1511 మంది ధరఖాస్తులు చేసుకోగా 1437 మంది హాజరయ్యారు. 74 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకనిమిషం ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు ఏవరు లేరు. రెండవ సంవత్సరం పరీక్షలు 87 కేంద్రాల్లో నిర్వహించారు. జనరల్ విద్యార్థులు 2404 మంది ధరఖాస్తు చేసుకోగా 2196 మంది హాజరయ్యారని 208 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 531 మంది ధరఖాస్తు చేసుకోగా 512 మంది హాజరయ్యారు. 19 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఆర్ఐఓ 8 సెంటర్లు,, డివిఇఓ 13, హెచ్‌పిసి 08, డిఇసి 10, ఫ్లయింగ్‌స్క్వాడ్ 34, సిట్టింగ్‌స్క్వాడ్స్ 16, కస్టోడియన్స్ 22 పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆర్ఐఓ గురవయ్యశెట్టి తెలిపారు.

## ప్రభుత్వ భూములు అనుభవంలో వున్న రైతులకే పట్టాలు- ఆర్డీఓ



**జూపాడు బంగ్లా, మే 25 ప్రభాతవార్త :** జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆదేశాల మేరకు నందికొట్కూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములు అనుభవంలో వున్న రైతులకు పట్టాలిచ్చేందుకు ప్రతిపాధనలు సిద్ధం చేస్తున్నట్లు ఆర్డీఓ దాసు తెలిపారు. జూపాడుబంగ్లాలోని తహశీల్ధార్ కార్యాలయాన్ని గురవారం ఆయన తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందన అర్జీలు, జగనన్నకు చెబుదాం, రీసర్వే, చుక్కల భూములపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నందికొట్కూరు మండలంలోని దామగట్ల, అలూరు, మద్దిగట్ల తదితర గ్రామాలకు చెందిన 101 మంది రైతులు 173 ఎకరాల ప్రభుత్వ భూములను అనుభవిస్తున్నారన్నారు. ఈ నెల 28 వతేది లోపు అనుభవంలో వున్న రైతుల వివరాలు సేకరించి, భూముల సబ్ డివిజన్ రికార్డులు సిద్ధం చేస్తామన్నారు. ఈ నివేధికను జిల్లా జాయింట్ కలెక్టర్‌తోపాటు, ఎమ్మెల్యే,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ పుల్లయ్య యాదవ్, డిప్యూటీ తహశీల్ధార్ నాగన్న, ఆర్ఐ శ్రీరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై అవగాహన



**పత్తికొండ,మే 25,ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కొరకు జీవనశైలి అనే 12రోజుల కార్యక్రమంలో భాగంగా పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జిల్లా పంచాయతీ అధికారి టి నాగరాజునాయుడు అధ్యక్షతన డిఎల్‌పిఓ ఎం ప్రకాష్ నాయుడు,పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ డి నరసింహులు ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి,సచివాలయ సిబ్బందికి,వాలంటరీలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## పాండవగల్లు ప్రభుత్వ పెద్దచెరువును సాగు చేయకుండ ఆపండి

**ఆదోని రూరల్,మే 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాండవగల్లు ప్రభుత్వ పెద్ద చెరువును సాగు చేయకుండ ఆపాలని పాండవగల్లు పెద్దచెరువు సాధన కమిటీ కన్వీనర్ ఎం తాహెర్‌వలి, నాయకులు రామదాసు,వెంకటేష్‌లు అన్నారు. గురువారం పెద్దచెరువు సాధన కమిటీ గ్రామ చెరువులో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో డివిజన్ కోర్టు,జిల్లా కోర్టులు ప్రభుత్వానికి అనుకూలంగా ప్రభుత్వ చెరువని తీర్పులు ఇచ్చినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ప్రస్తుతం 2013లో అక్రమ భూస్వామి ఆదోని తహశీల్దార్,ఆర్డీఓలపై హైకోర్టులో కేసు వేసిందని అక్రమ భూస్వామికి అనుకూలంగా కోర్టులో ఎలాంటి స్టే ఆర్డర్ లేనప్పటికీ అక్రమ భూస్వామి సాగు చేసుకోవడానికి అధికారులు అక్రమ భూస్వామికి వత్తాసు పలుకుతున్నారన్నారు. హైకోర్టులో అక్రమ భూస్వామికి అనుకూలంగా స్టే లేదు కనుక సాగును ఆపాలని లేనిపక్షంలో సాగును అడ్డుకుని తీరుతామని పెద్దచెరువు సాధన కమిటీగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్,ఆంజనేయ,చిన్న తాయన్న,చంద్రశేఖర్,రంజాన్,రామాంజనేయులు, రాములు,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరం

**పగిడ్యాల, మే 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిభిరంలో భాగంగా గురువారం విద్యార్థులచేత కథల పుస్తకాలను గ్రంథాలయఅధికారిణి మద్దమ్మ చదివించారు. అనంతరం ఇంగ్లీషు గ్రామర్ ను బి.మల్లేశ్వరరావు విద్యార్థులకు బోధించారు.గ్రామర్‌లో టెన్స్ కాలములుఅనే టాఫిక్‌ను అర్థమయ్యేవిధంగా బోధించారు. అదేవిధంగా క్యారమ్స్,మ్యూజికల్ చైర్స్ కుర్చీల అటను ఆడించారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ బిస్కెట్లు, చాక్‌లెట్స్ అందజేశారు.


## నేడు తుగ్గలికి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ రాక

**తుగ్గలి,మే 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలికి నేడు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వీనర్ శభాష్‌పురం హనుమంతులు తెలిపారు. ఈ నెల 30న పత్తికొండకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించేందుకు వస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ తుగ్గలిలోని మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తమ్మారెడ్డి స్వగృహం నందు ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కావున మండలంలోని వైసిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు హాజరు కావాలని వారు కోరారు.

## ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన దొర్నిపాటి జక్రియ

**శిరివెళ్ల, మే 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో దొర్నిపాటి జక్రియ వారి కుటుంబం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడికి ఘనస్వాగతం పలికారు. దొర్నిపాటి జక్రీయా డి ఇస్మాయిల్ డి బాషలు, డి ఖలీల్‌లుభారీ ఎత్తున హాజరై ఎమ్మెల్యే గజమాలతో సత్కరించి గడప గడపకు ఆహ్వానించారు. గత వారం రోజులు జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, మాజీ జడ్పీటిసి నజీర్, సీనియర్ నేత అబ్దుల్ సలామ్, ఎంపీపీ నాయక్ మహ్మద్ వసీమ్, జడ్పీటిసి దిల్షాద్‌ముజఫర్ హుసేన్, నాయకులు, కార్యకర్తలు, దొర్నిపాటి జక్రియ తమ నివాసంలో అతిద్యం కల్పించారు. బానసంచా పేళ్లులు మల్లెపూల వర్షం కురుపిస్తు పార్టీ నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య ఎమ్మెల్యేపై అభిమానాన్ని చాటుకున్నారు.

## గృహ నిర్మాణాలు ప్రారంభించకుంటే పట్టా రద్దు



**చాగలమర్రి, మే25, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని జగనన్న లేఔట్లల్లో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాల్లో గృహ నిర్మాణాలు చేపట్టకుంటే పట్టాలు రద్దు చేస్తామని తహసీల్దార్ విజయ్‌కుమార్ హెచ్చరించారు.గురువారం స్తానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగనన్న లేఔట్లల్లో స్థలం పొందిన ప్రతిఒక్కరు ఆ గృహ నిర్మాణం చేయాలని స్పష్టం చేశారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జగనన్న లేఔట్లల్లో ఈనెల చివరినాటికి నిర్మాణ పనులు ప్రారంభించకుంటే పట్టాను రద్దుచేసి 90రోజుల్లో అరుహ్వలకు పంపిణీ చేస్తామన్నారు.లేఔట్లల్లో అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు.ప్రభుత్వం అందిస్తున్న లబ్దితోపాటు స్వయం సహాయక సంఘాల నుంచి రూ.30వేల వరకు రుణం తీసుకుని నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు.

## ఆలయ భూమికి నష్టపరిహార చెక్కు పంపిణి

**మహానంది, మే 25, ప్రభాతవార్త:** శ్రీకామేశ్వరీ సహిత మహానందీశ్వరస్వామివార్ల భూమి సుమారు 6.97 ఎకరాల భూమి కుందూనది పరివాహక ప్రాంత విస్తరణ నిమిత్తం ప్రభుత్వం వారు తీసుకోవడం జరిగింది. అయితే సదరు భూమికి సంబంధించిన రూ.49 లక్షలు అవార్డు నం.1/2013 తేది 17-06-2013న ప్రకటించడం జరిగింది. సదరు భూమి సర్వీస్ ఇనాం భూమి సర్వీసు దారుడు చంద్రమోహన్ వెలుగోడు అభ్యర్థన తెలిపియున్నాడన్న నేపథ్యంలో రెవిన్యూశాఖ వారు నష్టపరిహారం చెల్లించకుండా పెండింగ్ పెట్టడం జరిగింది. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సహకారంతో సదరు భూమికి సంబంధించిన నష్టపరిహారాన్ని గురువారం నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులు చేతుల మీదుగా ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి అందుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ఓ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ఆలంకొండ తెదేపా నాయకుడు అకాల మృతి

### - జిల్లా,మండల తెదేపా నాయకుల సంతాపం..



**క్రిష్ణగిరి,మే25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆలంకొండ గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు హరిజన నడిపి సుంకన్న(52) గురువారం అకాలమరణం చెందాడు.అతను కెఇ కుటుంబానికి విధేయుడుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడినట్లు క్రిష్ణగిరి మండల తెదేపా అధ్యక్షులు కటారి కొండ మర్రి శ్రీరాములు తెలిపారు.సుంకన్న అకాల మరణం తెదేపాకు తీరని లోటన్నారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా తెదేపా కార్యవర్గ సభ్యులు ఆలంకొండ నబిసాహెబ్,తెలుగుయువత అధ్యక్షులు రఫీ మృతదేహంపై పుష్పగుచ్ఛం నివాళులు అర్పించారు.మృతుని కుటుంబసభ్యులను ఓదార్చి సంతాపం తెలియజేశారు.అతని కుటుంబానికి కెఇ కుటుంబం అండగా ఉంటుందన్నారు.

## ముచ్చుమర్రి సచివాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం



**పగిడ్యాల, మే 25, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుమర్రి సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లకు గురువారం వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు చేసిన సేవకు గుర్తుగా మండల అభివృద్ధి అధికారి బివి..రమణ, మండల విస్తరణాధికారి పుల్లయ్యలచేత కొత్త ముచ్చుమర్రి సర్పంచ్ కాటం రాథమ్మ ఎంపిటీసి కళావతమ్మలు వాలంటీర్లకు దుశ్శాలువాలతోపాటు సర్టిఫికెట్లను అందజేయించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి పుల్లయ్య మాట్లాడుతూ వాలంటీర్లు రాష్ట్రప్రభుత్వంప్రాధాన్యత కార్యక్రమమైన నవరత్నాల ద్వారా గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వ లబ్ధిపొందేలా కృషిచేశారనీ వారి సేవలను అభినందించారు. వాలంటీర్లు అందరు వారికి కేటాయించిన గృహాలకు మరింత సేవచేసి వజ్ర, సేవరత్న పొందే విధంగా కృషిచేయాలనీ మండల అభివృద్ధిఅధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి పుల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఇంజనీర్ జ్యోతి, కొత్త ముచ్చుమర్రి సర్పంచ్ కాటం రాథమ్మ, పాత ముచ్చుమర్రి సర్పంచ్ అంజనేయులు, ఎంపిటీసి కళావతమ్మ, మాజీ గ్రామసర్పంచ్ బోయ మద్దిలేటి,పంచాయతీ కార్యదర్శి , సచివాలయ ఉద్యోగస్తులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గైనికాలజిస్టుగా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ కల్పన



**పత్తికొండ,మే 25,ప్రభాతవార్త :** పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో గైనాలజిస్టుగా డాక్టర్ కల్పన గురువారం భాధ్యతలు చేపట్టారు. ఇటీవల వార్త పత్రికలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లేక రోగులు,గర్భిణులు,బాలింతలు ఇబ్బందులు పడుతున్నారని కథనం రావడంతో జిల్లా కలెక్టర్ సృజన పట్టణంలో పర్యటించి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేయడం జరిగింది. ఆసుపత్రిలో గైనికాలజిస్టు కావాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిక జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. ఇందుకు స్పందించిన కలెక్టర్ సృజన పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి గైనికాలజిస్టును నియమించారు. అందులో భాగంగా గురువారం గైనికాలజిస్టుగా డాక్టర్ కల్పన బుధవారం భాద్యతలు చేపట్టారు. దీంతో గర్భిణులు,బాలింతలకు మెరుగైన వైద్యం అందుతుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## కార్తికేయునికి షష్టి పూజలు



**మద్దికెర,మే 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం నందు షష్టి సందర్భంగా స్వామి వారికి సామూహిక అభిషేకాలు,జాతకంలో అశ్లేష నక్షత్ర దోశము,కుజదోషం,రాహుకేతు నివారణ, ఉద్యోగ,విద్య,వ్యాపార,అభివృద్ది కొరకు,వివాహ,సంతాన,ఆరోగ్య సమస్యల కొరకు సామూహిక హోమాలు విశేష పూజలు,అర్చనలు చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించినట్లు ఆలయ నిర్వాహకులు ఎస్ విజయప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ పూజల్లో గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## ఎస్సి కాలనీలో తాగునీటి

# కష్టాలు ఇంకెన్నాళ్లు..?

### - దీనికి పరిష్కామే లేదా..

**తుగ్గలి,మే 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎస్సి కాలనీలో తాగునీటి కష్టాలు ఇంకెన్నాళ్లు..దీనికి పరిష్కార మార్గమే లేదా..?అని కాలనీవాసులు పాలకులు, అధికారులపై మండిపడుతున్నారు. సుమారు 2నెలలుగా అంగన్వాడి కార్యాలయం వద్ద ఉన్న తాగునీటి ట్యాంకులలో నీళ్లు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్సి కాలనీలో కొళాయిలు ఉన్నప్పటికీ కుళాయిలకు నీరు ఎప్పుడు వస్తాయో..లేదో..తెలియని పరిస్థితి నెలకొందని కాలనీవాసులు అంటున్నారు. తాగునీటి కోసం తమ పనులను మానుకుని కుళాయిల వద్ద నిరీక్షించాల్సిన రోజులు దాపరించాయని అన్నారు. గతంలో కొళాయిలకు సమృద్ధిగా నీరు వచ్చేవని,గత రెండు నెలలుగా కుళాయిలకు నీళ్లు ఎప్పుడు వస్తాయో..తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యంగా మహిళలు తాగునీటి కోసం ట్యాంకులలో తాగునీరు లేక తమ పనులను మానేసి నానా అగచాట్లు పడుతూ ఎంతో ప్రయాసపడి అంతంత దూరం బోర్ల వద్దకు వెళ్లి బిందెలతో నీళ్లను మోసుకొస్తున్నామని మండిపడ్డారు. ఎస్సి కాలనీలో నీటిట్యాంకులు బోరు ఉన్నప్పటికీ అవి కాలనీకి దిష్టిబొమ్మలా కనిపిస్తున్నాయి తప్ప వాటిలో నీళ్లు మాత్రం రావు అని అంటున్నారు. కనీసం ఎస్సి కాలనీలో నీటి సమస్య వెంటాడుతున్న పాలకులకు,అధికారులకు,తెలిసినప్పటికీ తాగునీటి సమస్య పరిష్కారమార్గం చూపకపోవడం చాలా విచారకరమని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకుని ఎస్సి కాలనీలో వెంటాడుతున్న తాగునీటి సమస్యను పరిష్కార మార్గం చూపాలని కాలనీవాసులు వేడుకున్నారు.



## సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ; ప్రదీప్‌రెడ్డి



**కౌతాళం, మే25, ప్రభాతవార్త ;** సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని నదిచాగి సచివాలయం పరిధిలోని మ్యాళిగనూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఇంటింటికి ప్రదీప్‌రెడ్డి వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన పథకాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కుటుంబం ఈద మా ప్రభుత్వం మీద మీరు ఉంచిన నమ్మకానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. ఇప్పటికే మీకు అందించిన పథకాలతో పాటు మరింత మేలు చేసేవిధంగా కృషి చేస్తామని లబ్ధిదారులకు తెలుపుతూ ఇక్కడ గ్రామం వారు మమ్మల్ని ఇంతలా ఆప్యాయంగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో ఎలాంటి చిన్నపాటి సమస్యలు ఉన్నా వెంటనే సదరు అధికారులు సమస్యలను పరిష్కరించాలని అక్కడున్న వలంటీర్లకు, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రహ్లాద ఆచారిస్వామి, రామన్నగౌడ, ఎంపీడీఓ జనార్దన్, జగన్‌మోహన్‌రెడ్డి, ఏఓ శేషాద్రి, ఆర్ఐ రాజశేఖర్, వెంకటరామరెడ్డి, ఆయాశాఖల అధికారులు, వల్లూరు మర్రెగౌడ, ఈశప్పగౌడ, సోమశేఖర్‌గౌడ, బసప్పగౌడ, ఎంపీటీసీ లింగన్నగౌడ, ఉపసర్పంచ్ నాగేశ్, రమేష్, కాంతయ్య, హనుమంత, పాల్‌దినకర్, వడ్డే రాము, సమ్మద్, ఆయా గ్రామాల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తపల్లి ఇంఛార్జీ ఏస్సై గా హుస్సేన్ భాషా బాధ్యతలు



**కొత్తపల్లి,మే25,ప్రభాతవార్త ;** కొత్తపల్లి ఇంఛార్జీ ఏస్సై గా ఆత్మకూర్ ఏస్సై హుస్సేన్ భాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తపల్లి మండలం లో పనిచేస్తున్న ఏస్సై ముబీన్‌తాజ్ అన్నమయ్య జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మండలంలోని శాంతిభ ద్రతల పరిరక్షణకు కృషిచేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.

## టిఎస్ ఎంసెంట్ పరీక్ష ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**కర్నూలు విద్య, మే 25, ప్రభాతవార్త:** గురువారం ప్రకటించిన టిఎస్ ఎంసెట్ (అగ్రికల్చర్, ఇంజనీరింగ్) పరీక్ష ఫలితాల్లో మరోసారి నారాయణ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కర్నూలు నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి లింగేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఐ కరోలినా ఎవెలిన్ 86వ ర్యాంకు, కె సాయి ముఖేష్ 137వ ర్యాంకు, పి పంకజాక్షి 271వ ర్యాంకు, వై ప్రవల్లిక 273వ ర్యాంకు, వై దినేష్ 310 ర్యాంకు, డి సాహితి 326వ ర్యాంకు, జె దినేష్‌రెడ్డి 366 ర్యాంకు, సి శబరీష్ 456 ర్యాంకు మరిన్ని ర్యాంకులు సాధించారన్నారు. అలాగే టిఎస్ ఎంసెట్ ఇంజనీరింగ్ నందు జె పవన్‌కుమార్‌రెడ్డి 856వ ర్యాంకు, కె విజయ తేజస్విని 1074 ర్యాంకు, ఇ హరిణి 1234వ ర్యాంకు, బి విశ్వనాథ్ 1255 ర్యాంకు ఆర్ నిహారిక 1341వ ర్యాంకు ఎ అనుగ్య 1362వ ర్యాంకు, బిజే మనోజ్ కుమార్ 1571వ రా ్యంకు మరిన్ని రా ్యంకులు వచ్చినట్లు తెలిపారు. ఇలా ర్యాంకులను కైవసం చేసుకోవడంలో నారాయణ విద్యాసంస్థలు మరోసారి విజయకేతనం ఎగురవేశారు. ఈసందర ్భంగా కర్నూలు నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి లింగేశ్వర్‌రెడ్డి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల డీన్‌లు, ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**మద్దికెర,మే 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో సచివాలయం-3పరిధిలో రూ.21లక్షల80వేలతో నూతనంగా పూర్తయిన రైతుభరోసా-3 కేంద్రం,సచివాలయం-2,3 పరిధిలో రూ.35లక్షలతో నూతనంగా పూర్తయిన రెండు ఆరోగ్య కేంద్రాలను పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి,ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు,సర్పంచ్ బండారు సుహాసిని,పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు,ఎంపిపి,జడ్‌పిటిసి,స్థానిక ఎంపిటిసిలు,వార్డుమెంబర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు గ్రామంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రాలను,రైతుభరోసా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరే విధంగా చేస్తామన్నారు. అనంతరం వాలంటరీలకు అవార్డులు ప్రధానం చేశారు. తదనంతరం ఖరీఫ్ సీజన్ మొదలవకముందే గ్రామస్థాయిలో రాయితీపై వేరుశనగ విత్తనాలను అర్హులైన రైతులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవుకు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్.నరేంద్ర



**అవుకు,మే25,ప్రభాతవార్త:** అవుకు మండల ఎస్గా ఎస్.నరేంద్ర గురువారం బాధ్యతలు చేపట్టారు.బదిలీల్లో భాగంగా గూడూరు ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్.నరేంద్ర అవుకు ఎస్ఐగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్.నరేంద్ర మాట్లాడుతూ మండలంలో ప్రజలు శాంతియుతంగా,స్వేచ్ఛగా జీవించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ప్రజలు స్వేచ్ఛ జీవనానికి ఇబ్బందులు కలిగిస్తే అటువంటి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే అటువంటి వారి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర శాంతిభద్రతలు కాపాడి ప్రజల మనన్నలను పొందాలని పలు ప్రజా సంఘాల నాయకులు కోరుకుంటున్నారు.

## కౌలు పత్రాల పై రైతులకు అవగాహన



**బేతంచెర్ల,మే25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎం పెండేకల్ గ్రామంలో గురువారం రైతులకు కౌలు పత్రాల పై మండల వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కౌలు పత్రాలను పొందిన 11నెలల వరకు ఆ పత్రాలకు కాలపరిమితి ఉంటుందని తెలిపారు.కౌలు పత్రాలు పొందడం వల్ల ప్రభుత ్వం ఇచ్చే పండిన పంటలకు మద్దతు ధర,పంట బీమా,నష్టపరిహారం,ఇతర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆయన అన్నారు.కౌలు పత్రాలు కావాల్సిన రైతులందరూ రైతుభరోసా కేంద్రాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్ లేదా వీఆర్వోల వద్ద దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు మహమ్మద్,మధు,రైతులు.వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడి మృతికి సంతాపం



**చాగలమర్రి,మే25,ప్రభాతవార్త:** మండలంలోని శెట్టివీడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు రాంనారాయణరెడ్డి(45)అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజే ం ద్రారెడ్డి గురువారం శెట్టివీడుకు చేరుకుని మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సానుభూతి తెలిపిన వారు వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్,ఎంపిపి వీరభద్రుడు,ఎంపిటిసి పత్తి నారాయణ,వైస్ ఎంపిపి ముల్లా రఫి,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,నాయకులు వెంకటరమణ,ఖాదర్‌బాషా, మనో హర్‌రెడ్డి,పి.ఎన్.మహబూబ్ బాషా,లక్ష్మినారాయణరెడ్డి,హనుమంతరెడ్డి,ప్రసాదరెడ్డి తదితరులు ఉన్నారు.

## కలుషీత వాతావరణం పర్యావరణ జీవనశైలీ విధానంలో మార్పురావాలి

**నంద్యాల, మే 25, ప్రభాతవార్త:** మానవ జీవన విధానంలో ప్లాస్టిక్ రహిత జీవన విధానం నీటి పొదుపు, ఆరోగ్యకరమైన జీవన విధానం, ఇంధన పొదుపు వ్యర్థాల తగ్గింపు మానవుని మనుగడకు ముఖ్యమైన అంశాలని వీటిని ప్రతిఒక్కరు పాటించి పర్యావరణ రహిత జీవన విధాన శైలీని పెంపొందించుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారి యోగేశ్వర్‌రెడ్డి, అటవీశాఖ అధికారులు జాకీర్ ఉశేన్ విజయలక్ష్మి, శ్రీనివాసులు, పరమేశ్వరీలు పేర్కొన్నారు. గురువారం ఈరెండుశాఖల అద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్లాస్టిక్ ఈవ్యర్థాల తగ్గింపు లేకపోతే భూమి వాతావరణం కలుషీతమై మానవుని మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని భూమిలోపల ప్లాస్టిక్ నసించిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుందని ఈపరిస్థితులకు కారణమైన మానవులు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నేటి సమాజంలో ప్రతిఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతిఒక్కరు బజారుకు వెళ్లె సమయంలో ఒక సంచిని తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని నిరుపేద దళిత కుటుంబాలకు భూములు కేటాయించాలి - ఎమ్మార్పీఎస్



**బేతంచెర్ల,మే25,ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న భూములులేని నిరుపేద దళిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ డోన్ నియోజకవర్గం అధ్యక్షులు నత్తి సత ్యం మాదిగ,మండల అధ్యక్షులు మాధవస్వామి మాదిగ,జె.మద్దిలేటిలు గురువారం డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు బుంగ సంజయ్ మాదిగ,రమేష్ మాదిగల పిలుపు మేరకు మండలంలోని 200 భూములులేని దళిత కుటుంబాలకు ఒక ఎకరా చొప్పున భూములు కేటాయించాలని తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు భూములు కేటాయించడం వల్ల వలసలు ఆగిపోతాయని దాని వల్ల వారి పిల్లలు విద్యావంతులుగామారి ఆర్థిక స్వావలంబన పొందడం జరుగుతుందన్నారు.దీని పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు నాగశేషుడు,మద్దయ్య,నాగమద్దయ్య,మధుశేఖర్,రవిశేఖర్,రాజేష్,కృష ్ణంరాజ్ మాదిగలు,పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సెబ్ పోలీసుల దాడులు.... ఒకరు అరెస్ట్ - పది బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం



**ఆదోనిటౌన్, మే25, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని బొబ్బులమ్మ గుడి వద్ద అమరావతి అంజి అనే వ్యక్తి మోటార్‌సైకిల్‌పై గురువారం 10 బాక్సుల కర్ణాటక మద్యం తీసుకొస్తుండగా పక్కా సమాచారంతో దాడులు చేసి పట్టుకోవడం జరిగిందని సెబ్ సీఐ హరిక్రిష్ణ విలేకరులకు తెలిపారు. ప్రాపర్టీని స్వాధీనం చేసుకుని, సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి - ప్లానింగ్ కో-ఆర్డినేటర్ మనోహరరెడ్డి

**గడివేముల, మే25, ప్రభాతవార్త ;** విద్యాహక్కు చట్టం ప్రకారం 14 యేళ్లలోపు పిల్లలు బడియబట ఉండకూడదని సమగ్ర శిక్ష, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ మనోహర్‌రెడ్డి అన్నారు. గడివేముల మండలంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలను గురువారంనాడు పరిశీలించారు. అందులో భాగంగా జీఈఆర్ హౌస్ హోల్డ్ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని, ఏ ఒక్క పిల్లవాడు కూడా డ్రాప్ అవుట్ ఉండరాదని, వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణను, వలంటీర్ జ్యోతి మరియు సీఆర్పీలకు సూచించారు. అలాగే జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. పాఠశాలలు తెరిచే నాటికి జగనన విద్యాకానుకను విద్యార్థులకు అందించాలని సూచించారు. తర్వాత గడివేముల స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో రెమెడియల్ క్లాసులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ, మీరు ఉపాధ్యాయుల సూచనలు తూ.చ.తప్పకుండా పాటిస్తే పరీక్షల్లో ఉత్తీర్ణులవుతారని, అదేవిధంగా విద్యా సంవత్సరం కోల్పోకుండా ఉంటారని, కాబట్టి కష్టపడి చదివి ఉత్తీర్ణులు అవ్వాలని తెలిపారు. ఇదే పాఠశాలలో ఇంటర్మీడియెట్ మ్యాథమెటిక్స్ విద్యార్థుకు ఏఎస్ఓ దస్తగిరిరెడ్డి, ఈజీ మెథడ్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ టిప్స్‌ను వివరించారు. చిన్నచిన్న టిప్స్‌తో లెక్కల పరీక్షను సులభంగా పాసవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎంహెచ్ఓ హజరత్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ ఇదయతుల్లా, డీటీపీ విజయ్‌కుమార్, సీఆర్పీలు పాల్గొన్నారు.